## Telephone Conversation between Prime Minister Shri Narendra Modi and H.E. Boris Johnson, Prime Minister of the United Kingdom

March 12, 2020

---

# ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, యునైటెడ్ కింగ్డమ్ ప్రధానమంత్రి హెచ్ బోరిస్ .ఇ. జాన్సన్ ల మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణ.

మార్చి 12, 2020

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడి యునైటెడ్ కింగ్డమ్ ప్రధానమంత్రి హెచ్. ఇ. బోరిస్ జాన్సన్ నుండి ఈ రోజు టెలిఫోన్ కాల్ అందుకున్నారు.

కొత్త దశాబ్దంలో భారతదేశం-యుకె ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలన్న కోరికను ఇరువురు నాయకులు వ్యక్తం చేశారు. ఈ లక్ష్యం దిశగా ఒక సమగ్ర ప్రణాళికాపటాన్ని రూపొందించడం ఉపయోగకరంగా ఉంటుందని వారు అంగీకరించారు.

వాతావరణ మార్పుల రంగంలో భారతదేశం మరియు యుకె మధ్య సహకారంపై ముఖ్యంగా విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమి (సిడిఆర్ఐ) గురించి నాయకులిద్దరు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఏడాది చివర్లో గ్లాస్గోలో COP -26 కు ఆహ్వానించినందుకు ప్రధాని జాన్సన్కు ప్రధానమంత్రి మోడీ కృతజ్ఞతలు తెలిపారు.

COVID-19 మహమ్మారిపై ఇరు ప్రధానమంత్రులు అభిప్రాయాలు పంచుకున్నారు. UK ఆరోగ్య మంత్రి శ్రీమతి నాడిన్ డోరీస్ కు కరోనా వైరస్ సోకడం పట్ల ప్రధాని శ్రీ మోడి తన చింతను వ్యక్తపరచి ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రధానమంత్రి మోడి ఇరువురికి అనుకూలమైన తేదీలలో భారతదేశాన్ని సందర్శించాలని శ్రీ జాన్సన్కు తన ఆహ్వానాన్ని పునరుద్ఘాటించారు.

క్రొత్త ఢిల్లీ
మార్చి 12, 2020

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.